వంద రూపాయిల నోటు

వి. నారాయణరావు

డబ్బుకావలిసొచ్చింది. చాలా అవసరంగా. కొన్ని సరుకులు కావాలి. ఇతరఖర్చులకు కొంతకావాలి. మా మరదలూవాళ్లూ వచ్చారు. వాళ్లంతా బెజవాడ వెళ్లాలనుకున్నారు. కేవలం సరదాకే అనుకోండి. వాళ్లతోబాటు మా శ్రీమతికూడా బయలుదేరాలని సంకల్పం. సంకల్పం అయితే భేషుగ్గా ఉందిగాని, కేవలం కరచరణాలు మాత్రం చాలవు దాన్ని ఆచరణలో పెట్టడానికి. తొమ్మిదవ అంగం, అతి ప్రధానాంగం, డబ్బుకావాలి. దానికోసం పరిశ్రమించాలి చూడండి. కావసిలినప్పుడల్లా, కావలిసినంత దొరికే వస్తువైతే అది 'డబ్బు' కానేకాకుండా పోతుంది.

మరీ యీ ఒకటవతారీఖు నెలకి ఒక్కసారే రావడం మరీ అన్యాయంగా ఉన్నదనీ, అధమం రెండుసార్లైనా రావడం చాలా అవసరమనీ మా శ్రీమతి తన కనీసపు కోర్కెను చాలారోజుల క్రితమే బయట పెట్టింది. కాని ఆమె వాంఛ నెరవేరే సుదినం యింకా రానందువల్ల ఆనెల చివరి దినాన నేను రోడ్డు మలుపుదగ్గర నిలబడి, నెపోలియన్‌లా చేతులు వెనక్కి కట్టి, తల ముందుకువంచి వ్యూహం పన్నగడకోసం ఆలోచన చెయ్యవలసి వచ్చింది.

ఈనాటివరకూ చాలా అరుదుగా డబ్బు అడిగిన ఆసామీని అడగాలిగాని, మిగతా వాళ్లు దమ్మిడీ యివ్వరనే రహస్యం నాకు ముందే తెలుసు. వరూధినికి "వనవిల్తు శాస్త్రమున మినుకులా వర్తించు పని"లా నాకు అప్పు పుట్టించడం సన్నతో బెట్టిన విద్య! నా స్నేహబృందంలో అలాంటి వ్యక్తులు యిద్దరు. వాళ్లని ఎప్పుడూ యింకా అప్పు అడగలేదు. ఇలా ఆలోచిస్తూండగా షావుకారు ఎదురయ్యాడు. సినీమాకే కాబోలు సీరియస్‌గా వెళిపోతున్నాడు. వీణ్ణి అడిగిచూదాం...యివ్వడు మూడు వంతులు.

"ఎక్కడికో సీరియస్‌గా వెళ్లిపోతున్నారు షావుకారుగారు. కొంపదీసి సినిమాకి కాదుగదా" అని ఆపాను.

షావుకారు ఆగాడు. "లేదురా-పార్కులో వెంకట్రావుగాడితో పనుండి. వాడక్కడ ఉంటానన్నాడులే."

నాకు తెలుసు యిది నాటకమని. సినిమాకని చెపితే ఎక్కడ యితరులు వస్తారో అని పీడిభయం.

"ఏడిశావులేవోయ్ - వెధవ పనిలేని సమయం ఒకటుందీ నీకు-సర్లేగాని పిక్చర్‌కి పోదాం వస్తావా? డబ్బులు నే పెట్టుకుంటానులే గాభరాపడకు"

"లేదురా...నిజంగానే పనుంది....."

నీళ్ళు నమిలాడు షావుకారు.

"సరే. రే పెల్దాం...తప్పకుండా రా-*First show* కి."

"అల్లాగేలే..."

"అవును గాని నడు చెప్తాను. కొంచం నీతో పనుందిరా."

"ఏమి టది"

"ఏమీలేదు,అవసరంగా ఒక ఐదురూపాయిలు కావాలి. మళ్ళా రేపిచ్చేస్తాను. నాదగ్గరో అయిదున్నాయి. యింకో అయిదు అవసరమయింది. నీదగ్గర తప్పకుండా ఉంటుందనే ధైర్యంతో అడిగాను."

"రామరామ - ఉంటే నీ కొద్దంటానురా. అసలీవాళ పొద్దున్నయితే అయిదే కాదు అయిదు వందలిచ్చేవాణ్ణి. యిప్పుడు దమ్మిడీ ఉంటే చచ్చినంత ఒట్టు. ఏమనుకోకు నా యివ్వలేనందుకు." షావుకారు గబగబా వెళ్ళిపోబోయాడు.

"సరే. దానికేంలే. ఫరవాలేదులే. మా గిరినడిగి తీసుకుంటాను. వాడు మనకు కొంత యివ్వాలిలే. రేపు మరిచిపోకుండా సినీమాకి రావాలి సుమా."

షావుకారుగా వెళ్ళిపోయాడు. అసలు వాడిస్తాడని నే అనుకోనేలేదుగా. అసలు డబ్బుకీ వాడి ప్రాణానికీ లంకె. లక్షాధికారి బిడ్డడా, ఒక్కసారి సినీమాకైనా చూస్తూ చూస్తూ డబ్బు ఖర్చు పెట్టలేదు. అథవా వెళ్ళదల్చుకున్నా ఎవ్వరూ చూడకుండా, ఎవరితో చెప్పకుండా వెళ్తాడు. లేకపోతే ఎవరేనా వెంటపడితే వాడి ఖర్చు భరించాలిసొస్తుంది. ఇప్పుడు వాడు సినీమాకే బయలుదేరాడు. వాడి వేషం, వాలకం గ్లాస్కో లాల్చీ లోపల రూపాయి నోట్లూ, యీ విషయం చెప్పేస్తున్నాయి.

* * *

నా మొదటి గట్టినమ్మకం శ్రీనివాసరావు దగ్గర ప్రయత్నించాలి. అతను చిరకాలం నుంచీ మిత్రుడు. బజారులో *Fancy shop*. ఆ షాపులో కొన్ని సామానులు అరువిచ్చినా చాలు. మనకి డబ్బే యివ్వక్కరలేదు. సరే. షాపుకి వెళ్ళాను

"ఏమండోయ్. శ్రీనివాసరావుగారు, వ్యాపారం బాగా సాగుతోందా"

"ఏదో మీ దయవల్ల."

"షాపు బాగా పెద్దది చేశారే"

"అవునండి - యీమధ్య మీరెక్కడా కనపడడం లేదే"

ఏమిలేదండి, ఆఫీసులో పనులెక్కువయి. అసలు తీరుబడి ఉండడం లేదండి. చూడండి మనదగ్గర పియర్స్ సోపుందా?

"ఆ ఉందండి. పియర్సుంది, క్యూటికూరా ఉంది. పాండ్సుంది. మీ కేది కావాలి?"

"పాండ్సు ధర ఎంతండీ?"

"ఆ? ఎంతండి, రూపాయిముప్పావలా."

"అబ్బా ధర పెరిగిందండీ. సరేగాని, యింకా రిబ్బన్లూ అవీకూడా కావాలి."

శ్రీనివాసరావు లేచి నిలబడి రిబ్బన్లు చూపించడం ప్రారంభించాడు. పౌడరు డబ్బాల రకాలు ముందు పేర్చాడు. నేను మెల్లిగా ప్రారంభించాను.

"శ్రీనివాసరావుగారూ నేనూ యిలా తిన్నగా ఆఫీసునుంచి యిటు వస్తున్నాను. యీ సరుకులు కొంచం అర్జంటుగా కావాలి. రేపు ఉదయం డబ్బు పంపించడానికి మీ కభ్యంతరం లేదుగా." యీ మాటలనేసి శ్రీనివాసరావు మొహంకేసి చూశాను. అతను ఏమంటాడో అని.

అమృతమువంటి

అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తిని, పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగల సంజీవి.

30 మాత్రలు రు. 10. 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు మదాసు-1.

బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లు కావాలి

★ వందరూపాయల నోటు ★

"అరరె! బలేచిక్కు తెచ్చిపెట్టారే. మీబోటివాళ్లకి అప్పిస్తే ఏ భయమూ లేదనుకోండి. మీదగ్గర డబ్బు దాచుకొన్నట్టే. కాని మాకో వాటాదారున్నాడండీ. దాంతో, ఏవో లెక్కలూ వ్యవహారం; అసలీ అప్పు, అనామత్తు వ్యవహారం పూర్తిగా మానుకున్నాం. మీరూ అనుభవజ్ఞులు. మీకు తెలియందేముంది. అయినా ఒకపని చెయ్యండి. మీకు కావలసిన సరుకులు ఏరి యిక్కడ ఉంచండి. రేపుదయం మళ్లీ మీరు శ్రమ పడనక్కరలేకుండా, ఒక కుర్రాణ్ణి పంపండి డబ్బిచ్చి. ఈ సరుకులన్నీ కట్టి అతని చేతికిచ్చి భద్రంగా పంపుతాను." అన్నాడు ఎంతో సానుభూతి చూపిస్తూ.

నా మొగాన్ని నెత్తురు చుక్కలేదు. ఇంకేం మాట్లాడలేక, సరుకులు కావలసినవి తీసి పక్కనపెట్టి రేపు కుర్రాణ్ణి పంపుతానన్నాను. డబ్బు రాలేదు సరిగదా పైగా కొంతబాధ్యత నెత్తికొచ్చింది.

తలవంచుకుని చక్రవర్తి యింటికెళ్లాను. వీడొక్కడే నాకున్న రెండో గట్టి ఆధారం.

"చక్రవర్తి నా కర్జంటుగా అయిదు రూపాయిలు కావాలిరా" అన్నాను సిరియస్‌గా, ఏ ఉపోద్ఘాతం లేకుండా.

"బంగారుపురం, యిప్పుడసలు దమ్మిడీ లేదు. ఇవాళేదో పనుండి మా నాన్న నడిగితే తనదగ్గర అసలేమీ లేదన్నాడు... ఉంటే తప్పకుండా యిచ్చేవాణ్ణే."

ఇంక మళ్లీ మాట్లాడలేదు నేను. సరేలే, యింకోచోట చూస్తాను అని బయలుదేరి వచ్చేశాను. నేను బయలుదేరిన రోడ్డు తిన్నగా యింటిదాకా ఉందని మా గుమ్మం ముందు మా మరదలు పిలుపు వినిపించేదాకా తెలియలేదు

తిన్నగా యింటికెళ్లి పడుకున్నాను. భోజనంకూడా సరిగా చేయలేదు. ఏమిటింత దారుణమయిన వైఫల్యం? అయినా యీనెల చాలా ఎక్కువ ఖర్చయింది. అందుకే అప్పుకు బయలుదేరవలసి వచ్చింది. అయినా యీ ఆడవాళ్ళకి మరీ యింగిత జ్ఞానం లేదు లేకపోతే యిప్పుడు ప్రయాణమేమిటి? వాళ్లకేం తెలుసు యీ శ్రమ చెప్పేద్దామనుకున్నాను ప్రయాణం మానెయ్యమని..... ఏమో - చెప్పలేకపోయాను. కొత్తగా కాపురం పెట్టిన రోజుల్లో అర్థాంగి 'ప్రియురాలు' గా ఉంటుంది. (ఆవిడని ఆ రోజుల్లో అర్థాంగి అనడంకంటె సర్వాంగి అనడం మంచిది) కొన్నాళ్లకి ప్రియం తగ్గి చనువయిపోయి కేవలం భార్య అయి ఊరుకుంటుంది. ఏమో పాపం, ఎంత మనసుపడి ప్రయాణం పెట్టుకుందో. కాదంటే నొచ్చుకుంటుంది. ఇంత పురుషుడూ ఉండి పదిరూపాయిలు సమయానికి తేలేకపోతే. భార్యముందు ఎంత పరాభవం?- పైగా ఉన్నవారి యింటి పిల్ల. అయినా రేపు రాత్రికి గదా ప్రయాణం.

మర్నాడు పొద్దున్న మరదలు చేతి కాఫీ తాగి ద్రవ్యాన్వేషణకి బయలుదేరబోతున్నాను. యింతట్లో మరదలు పిలిచి

"బావగారికి మరీ పనిలేక పోతూందిట కాస్త పని చెప్పాలి. ఈ వంద రూపాయిల నోటుకి చిల్లర తెచ్చిపెట్టండి" అని నోటు చేతి కందించింది.

"మా ఊళ్లో యీ నోటుకి 90 రూపాయిలేనే శశీ-" అన్నాను నవ్వుతూ.

"పోనీ ఆ పదీ మీరు వేసి వందా పట్రండి. 'బావగారు సంపాదిస్తున్నారు గా'" అంది తడుముకోకుండా నోటు జేబులో పెట్టుకుని బయల్దేరాను

* * *

నాది కాకపోయినా వంద రూపాయిల నోటు జేబులో ఉండడం ఎంతో ధైర్యాన్నిచ్చింది. ఆ నోటు నాది కాదనడానికి ఏమీ ఆధారం లేదు. డబ్బు అతిచంచలం. సామాన్య నాయికలాగా అందరికీ వర్తిస్తుంది. అది ఎవరి చేతిలో ఉంటే వారిదే. ఇంకోరిది అనడానికి ఏ ఆధారమూ ఉండదు. మామూలుగా చొక్కాలూ, పంచెలూ, రిష్టు వాచీలు, భార్యలూ, వీటికన్నిటికీ గుర్తులుంటాయి. కాని డబ్బుకలా కాదు. డబ్బు ఎవరి చేతిలో ఉంటే వారి ఆస్తిఅయి చక్కా పోతుంది. ఇప్పుడు యీ వంద రూపాయిల నోటు నాదే నని పించింది. ఇంకో రెండంగుళాలు పెరిగిన వాడిలా నడిచాను.

ఈ వందరూపాయిలూ మార్చి మరదలు చేతికిచ్చేస్తే దీని విలువ ఏమీ పెరగదు. దీంతో ఒక అద్భుతమయిన నాటకం ఆడాలి. భలే - మంచి ఆలోచనే తట్టింది.

తిన్నగా చక్రవర్తియింటి కెళ్లాను. మా యింటి చుట్టుపక్కల వంద రూపాయల చిల్లర యివ్వగల పెద్దషాపు లేవీ లేవు బజారు చాలా దూరం. చక్రవర్తి యిల్లే దగ్గరలో మోతుబరుల యిల్లు.

"చక్రవర్తీ - చక్రవర్తీ"

చక్రవర్తి వచ్చాడు. "ఏమిరా నిన్న 5 రూపాయిలు దొరికాయా" అన్నాడు.

"లేదురా-అసలు అక్కరలేకపోయింది. మా నాన్న *T. M. O.* పంపేడు వంద రూపాయలు. అసలది *Expect* చేశాను. కాని ఆలస్యం అయిందన్నమాట. పొద్దున్నే వచ్చింది."

"*Very Good* - లక్ అంటే అలా ఉండాలి."

"సరేగాని నా కర్జంటుగా వంద రూపాయిల చిల్లర కావాలి.

నిన్న ఆ శ్రీనివాసరావుషాపులో కొన్ని సరుకులు కొన్నాను. ఇంకా తెల్లవారనేనాలేదు. అప్పుడే కుర్రాణ్ణి పంపించాడు. అయినా యింత *Idiot* అయిపోతున్నాడేమిట్రా శ్రీనివాసరావు. ఇంతలోకే పారిపోతామనుకున్నాడా?"

"పోనీరా - *Uncultured Brute.*" అన్నాడు చక్రవర్తి.

"అంగుకేరా వాడి డబ్బు వాడిమొహాన పారేసితే సరి బోడిడబ్బు -"

చక్రవర్తి లోపలికెళ్లొచ్చాడు.

"సరేగాని చక్రవర్తీ మాటినీకెళ్దాం వస్తావా? చార్లిచాప్లిన్ ముష్యూర్ వర్డో. చాలా బాగుంటుందిరా."

"అలాగే వెళ్దాం. యిదిగో బట్టలు వేసుకువస్తా - మరి చిల్లర యింకో గంటకి గాని దొరకదు. మా నాన్న "పూజలో ఉన్నాడు"

"అరె! ఆ కుర్రముండాకొడుకు యింటి దగ్గర కాసుక్కూచున్నాడు. మనకి మాటినీ టైమవుతోంది" అన్నాను.

చక్రవర్తి సావకాశంగా "వాడి కెంతివ్వాలి" అన్నాడు.

"ఆ! ఎంతరా ఐదు రూపాయిలలోపు.

"సరేయీ ఐదూ పట్టుకెళ్ళి వాడికిచ్చెయ్యి.

కృష్ణుడు ఎవరి చేతో దెబ్బలుతిని ఏడుస్తూ ఇంటికి వచ్చాడు. అమ్మ అడిగింది:

"మళ్లీ దెబ్బలాటలు సాగిస్తున్నావన్న మాట. నేనేం చెప్పాను? కోపం వచ్చినప్పుడు నూరు అంకెలు లెక్కపెట్టమన్నానా. లేదా?"

"అవునమ్మా, నేను లెక్కపెడుతూనే వున్నాను. ఇంతలో నాల్గ రాముడు మీదపడి కొట్టాడు. వాళ్లమ్మ వాణ్ణి యాభై అంకెలే లెక్కపెట్టమన్నదట."

మనం బజారులో నోటు మార్చినప్పుడు తీసుకుంటాలే."

"*Thanks* - వాడి శని వదలిపోతుంది.

సరే నేను యింటికెళ్ళి బట్టలేసుకుని సిద్ధంగా ఉంటాను. నువ్వు మాయింటికిరా. కలిసిపోవచ్చు మాటినీకి."

ధైర్యంగా యింటికి వచ్చాను చక్రవర్తి రాలేదు. ఆ 5 రూపాయీల నోటుని చూసి నవ్వుకున్నాను. ఈ చక్రవర్తే నిన్న దమ్మిడీ లేదన్న చక్రవర్తి. ఈ వేళ 100 రూపాయీల నోటు నా విలువ పెంచింది. చక్రవర్తి మ్యాటినీకి వస్తాడని నేను అనుకోలేదు. ఎందుకంటే యీరోజు ఆదివారం. వాళ్ళింట్లో ప్రతి ఆదివారం పూజకి సరంజామా సమకూర్చే బాధ్యత చక్రవర్తిది. వాళ్ళనాన్న చూస్తూండగా బయటికిరావడం చక్రవర్తితరం కాదు.

ఆదివారమైనా ఆఫీసుపని కొంచెముంది 12గంటలకి భోజనంచేసి ఆఫీసుకిపోయి పని చూసుకోవచ్చు. ఈ లోపుగా బజారుకి పోయిరావాలి. తిన్నగా శ్రీనివాసరావు షాపు దగ్గర కెళ్ళాను. నవ్వుతూ "మీరే స్వయంగా శ్రమపడి వచ్చారే" అన్నాడు. "నా పనికి రాక తప్పుతుందా శ్రమేమిటి?" అన్నాను.

గబగబా పర్సు తీసి — "నా కర్జంటు పనుంది. ఇంకో వండి కోర్టుకి వెళ్ళాలి. కొంత ఆ సరుకులు యిలా యివ్వండి ఎంత 5 రూపాయిలనుకుంటాను." అంటూ వంద రూపాయిల నోటు తీశాను.

శ్రీనివాసరావు మొహం పెద్దదయింది. అంత పొద్దున్నే అతని షాపులో చిల్లర ఉండదని నాకు తెలుసు.

"అరె! చిల్లర లేదండి—తెప్పించాలి."

"అయితే కుర్రాణ్ణి పంపించి తెప్పించండి త్వరగా."

"కుర్ర వాడు యింకా రాలేదండీ".

"చంపారే సరే - నేనిలా నోటుమార్చి పని వచ్చి యిస్తాను ఈ కట్ట యిలా యివ్వండి".

శ్రీనివాసరావు మాట్లాడలేకపోయాడు. వందరూపాయిలతో సహా ఉన్న నన్ను ఒక 5 రూపాయిల వస్తువులు పట్టుకెళ్ళద్దన లేకపోయాడు. టీవిగా, ఛాతీ విప్పుకొని ఆ కట్ట పుచ్చుకుని యింటిదారి పట్టాను. (వెండి కోర్టు సంగతి వట్టి నాటకమని తెలుసుగా)

ఇంటికెళ్ళి రణరంగ విజేతలా మొహం పెట్టి - ఆ డబ్బూ, ఆ వస్తువులూ, అర్ధాంగి కరకమల సమర్పితం చేశాను. ఆ మొహం వికసించింది. మనిషే పులకరించిపోయింది. మొహమంతా కళ్ళయి, ఆ కళ్ళంతా పాపై ఆ వస్తువులు చూసింది పెదిమలు సన్నగా నొక్కి, పెదిమల చివరల చిన్న గుంటలు పడితే, ఆ గుంటలనిండా సౌందర్యం నింపింది. కళ్ళల్లో నల్లపాపలు వయ్యారంగా ఒక మూలకి చేరి తాగుతున్నాయి ఆ సౌందర్యాన్ని.

* * * *

ఈ వందరూపాయీల నోటు యికే చిల్లర మార్చెయ్యొచ్చు.

మధ్యాహ్నం ఆఫీసు పని, నిద్ర, అన్నీ అయిపోయాక వీధిలోకి బయల్దేరాను.

రోడ్డుమలుపుదగ్గర షావుకారు కనిపించాడు.

"రా సినిమాకి పోదాం" అన్నాను. ధైర్యంగా.

నిన్నమాటిచ్చాడుగా. తప్పించుకోలేక పోయాడు. అయినా తను డబ్బు పెట్టుకో నక్కరలేదనే ధైర్యం బహుశా ఉండే వచ్చాడు.

బుకింగ్ దగ్గర నేను వందరూపాయిల నోటుతీసి టిక్కెట్లివ్వమన్నాను. చిల్లర లేదన్నాడు.

అప్పుడే ప్రారంభం బుకింగ్.

షావుకారు నోటుచూశాడు. మొహం రంగుమారింది. తను టిక్కెట్లుకొన్నాడు.

సినిమా అయిపోయింది. ఆవేళ షావుకారున్నంత హుషారుగా ఎప్పుడూ లేడు. అంత ఆప్యాయంగా ఎప్పుడూ మాట్లాడలేదు.

తిన్నగా యింటికివస్తూ మార్వాడి షాపులో చిల్లరమార్చాను. నోటు యిచ్చేస్తుంటే అప్రయత్నంగా రెండు కన్నీటి చుక్కలు రాలేయి కృతజ్ఞత ప్రకటిస్తూ ఇంతపనీ ఆ నోటు చేసింది మరదలు పుణ్యమా అని.

చిల్లరనోటు జేబులో వేసుకుని బయలుదేరాను. ప్రపంచమంతా ఒక పెద్ద వంద రూపాయిల నోటుమీద ఆనుకుంది—ప్రతివాడూ ఎప్పుడూ మార్చకుండా ఒకవంద రూపాయిలనోటు జేబులో ఉంచుకొంటే.

ఇంటికొచ్చేసరికి వాళ్ళు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు నేను చెప్పకుండా సినిమాకి వెళ్ళినందుకు అప్పజెల్లెళ్ళిద్దరికీ కోపం వచ్చింది. కోపం వచ్చినప్పుడు 'ఆవిడ' మొహం యింకా బాగుంటుంది.

అయితే మార్చని వందరూపాయీలనోటు కన్నా విలువైనదా యీ సౌందర్యం? ★

రాజూ - పేదా

అనువాదం.

పండూరి రామమోహనరావు

వెల రూ 2-0-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూల. బహిష్టు కాకుండుట. అకాల బహిష్ట, మైల జాస్తిగాను తక్కువగాను పోవుట కుసుమ రోగము సంతానహీనత. రక్తహీనత, మలబద్ధము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళ, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను కుదుర్చును. లోధ్ర స్త్రీలపాలిటి వరప్రసాదము, కల్పవృక్షము, కామధేనువు, కొంగు బంగారము, రత్నఖచిత యాభరణము, సర్వాభీష్ట ప్రదాయినియని వాడినవారు పలు విధములుగ స్తోత్రము చేయుచున్నారు.

అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధము, అజీర్ణము, కీళ్ల నొప్పులు, గోమరితనము, మేహవ్రణములు. సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును ఈ మేలైన యౌషధమువలన యెందరో యారోగ్యవంతులైనారు.

అర్క

సర్వజ్వర నివారిణి

ఆహార, విహార ఋతుభేద దోషంబుల వలన అన్నాశయమునందు క్రిమికీటకము చేరి పలువిధములైన జ్వరములు సంభవించుచున్నవి వాతజ్వరము. పిత్తజ్వరము కఫజ్వరము, సన్నిపాతజ్వరము, మరి యితర విషమజ్వరములను, కడుపులో ప్లీహము జ్వరగడ్డను కుదుర్చును ఈ ఔషధము పసిబిడ్డలకుగూడ యివ్వవచ్చును.

కేసరి కుటీరం

లిమిటెడ్

రాయపేట : మద్రాసు-14.

తెనుగుజిల్లాలకు. నైజాముకు ఏజంట్లు:

శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు

బెజవాడ. సికింద్రాబాదు